బాలసరస్వత్యనుబంధము నె ౩ రు.

శ్రీరస్తు.

శ్రీనీతికథామంజరి

(ప్రథమభాగము.)

ఇది

శ్రీ బాలసరస్వతీపత్రికాకార్యదర్శి యగు

మంగిపూడి - వేంకటశర్మచే

రచియింపఁబడి

బ్రహ్మశ్రీ, మహారాజశ్రీ శతావధానులు

శ్రీ తిరుపతి వేంకటేశ్వరకవీశ్వరులచే

సంస్కరింపఁబడినది.

(బాలసరస్వతీపత్రికనుండి పునర్ముద్రితము.)

మొదటికూర్పు.

చెన్నపురి.

శ్రీవైజయంతీముద్రాక్షరశాల.

1906

వెల, రు. 0—6—0

పీఠిక.

సోదరసోదరీరత్నములారా!

వెనుక సకలార్థదాయినీపత్రికయందు "స్త్రీనీతిమంజరి" యను పేర వచనరూపమునఁ బ్రచురింపఁబడిన నాలుగుచక్కనికథలనుఁ జూచి యవి స్త్రీజనాత్యంతోపయోగకరము లగుట నట్టిపొత్త మొండు వ్రాయఁ దలఁచి యది పద్యరూపమున నున్నచోఁ జదువరులకు మరింత యుత్సాహకరముగ నుండు నని తోఁచి ముందుగ నానాల్గుకథలనుఁ బద్యములుగ రచియించి మూఁడేండ్లకు మున్నె స్త్రీజనోపకారిణి యగు శ్రీజనానాపత్రికాముఖమునఁ బ్రకటించితిని. పిదప నేను వ్రాయ నెంచినరీతినిఁ గథలనుఁ గొలఁదికాలములోనే ముగించితిని. గాని కారణాంతరమున నాపత్రికయందు ముద్రింపింపక నిలుప వలసివచ్చినది. ఇందుఁ గొన్నికథలు మిగులఁ బెద్దవిగనుఁ గొన్నిచిన్నవిగను వ్రాయబడుటచే నీపొత్తము రెండుభాగములుగా భాగింపఁబడినది. ద్వితీయభాగముఁ గూడఁ గతిపయమాసములలో నిందె ప్రచురింతును. పైనఁ జెప్పఁబడిననాల్గునుఁ గాక రెండవభాగమునం గూడ నితరులచేఁగల్పింపఁబడినకథలు కొన్ని గలవు. కథారూపమున నుండుటచే దీనికి "స్త్రీనీతికథామంజరి" యను పేరుచిత మని యట్లొనరించితిని. ఇది బాలికలకుఁగూడ ననుకూలముగ నుండునటుల సాధ్యమైనంతసులభశైలిని వ్రాసినాఁడను. మరియు స్త్రీధర్మబోధినియందువలెనిందును రేఫశకటరేఫముల భేదము పాటింపఁబడలేదు. రలలకు యతిమైత్రి ఘటింపఁబడినది. అఖండయతులునుఁ బ్రయోగింపఁబడినవి. ఇంచుగాగమంబులునుఁ గొన్నిచోట్లఁ గలవు. కించిజ్జ్ఞుఁడనుఁ బిన్నవయస్కుఁడను నగుటచేతనుఁ, బొత్తమత్యచిరకాలముననె సమాప్తము చేయఁబడుటచేతను నిందుఁ బ్రమాదపతితాదిదోషము లనేకములుండవచ్చును. గాన సుధీమణు లెల్లరును గుణగ్రహణపారీణులగుదురుగాక! యని మిగుల వేడుకొనుచున్నాఁడను.

క. క్షీరములనుఁ గొని నేర్పున, నీరములను విడుచు హంస నికరముభాతిన్
సారములనుఁ గొనియుండలి, నేరములను విడరె! సుకవినికరములా—

క. కూరిమినిఁ దోఁచినట్టులు, కూరిచితిని మీకు మేలుఁ గోరుచు దీనిఁ
సారాసారవిభేదం, బారయకయె ప్రీతిఁ జదువరమ్మా! గరితల్

ఇట్లు,

మం. వేంకటశర్మ, బాలసరస్వ

శ్రీ నీతికథామంజరి.

ప్రథమభాగము.

౧ వ కథ. కాకి—బంగారుపిచ్చుక.

క. ఒకనాఁడు ప్రొద్దుపొడుపున
నొకకాకము మేతకొఱకు యూరికిఁజనియం
దొకచో మిక్కిలిచక్కని
యొకనగరుఁ గనియటకేగి యుల్లాసమునన్ 1

క. విచ్చలవిడి విహరింపుచు
నచ్చోనొకచక్కనచటి యధిపతికినిబల్
మచ్చికగల యొకబంగరు
పిచ్చుకఁగనియోర్వకిట్లు వెసవగచెనెదన్ 2

తే. అహహా! దీనియదృష్టమే మందునెందు
భాగ్యమన్న నునిట్లుండ వలదెకలదె
జగతిలోపలమాపక్షి జాతిలోన
దీనికెనవచ్చు భోగమెం దెడుఖగంబు 3

క. ఊరంతయుఁ దిరిగిననా
కేరును రవ్వంతయోరె మిడకకసరిపల్
మారును గొట్టుదురీదొర
గారాబముతోడదీని కాహారమిడున్ 4

క. ఆరయ, దీనికిఁధిన్నని
నోరును గడుజక్కనగుక నుగవయు మొగమున్

జారతర బుద్ధిముద్దులు
గారెడుసుద్దులును గరులుఁ గారణముగదా! 5

క. ఇవినావలె మాకులమం
దుదయించియు నన్ను మించి యుం భోగమ్ముల్
కొదలేక యనుభవింపగ
నెద మెరియగ నెట్టు నేసహించెదనకటా! 6

క. అని యోర్వలేనితనమునఁ
దనమనమున వాయసంబు తల పోయుచునుం
డెనచటి కంతటిలోపల
జనుదెంచి గృహాధిపతివె సన్ జటకంబున్ 7

ఆ. చెంతఁజేరఁబిలచి చేతిపై వ్రాలిన
గేలుపువ్విలీల మ్రోలనున్న
మునగచెట్టుపువ్వు లనుజూపి తెమ్మని
యనుపుటయునుసరగ నరుగుదెంచి 8

క. తనయేలికఁ గనిసంతస
మెనయఁగనవ్విరులుఁ దెచ్చియిడుచునడుమ నా
తనికరమున వ్రాలుచునె
మ్మినినాతండి డెడుమేత మేయుచునుండెన్ 9

ఆ. ఈవినోదమెల్ల నీక్షించు నాచిరం
జీవి కన్నులపుడు చిల్లులువడు
నట్లుతోచి గొబ్బ నను బిచ్చుకనుజీరి
చెట్టుమీదికరిగి యిట్టులనియె 10

క. అన్నా స్వతంత్రజీవన
మున్న తమది వదలిపరుల పోషణమునసీ
వున్నా వియ్యది నీమది

కెన్నఁగ నేభంగిఁగరము హితవయ్యెడినో 11

ఆ. పరుల కొలువుఁగొలుచు పనికన్న నైచ్యమీ
రేడులోకములను జూడరాదు
కావునను స్వతంత్ర జీవనమ్మె మేలు
గాఁగణింతురెందు ఘనులువినుము 12

క. మరియు నిదిగాక యింకొక
పరమరహస్యంబు మరుగఁ బరుపక నీకే
నెరిగింతు నీవుమాకుం
బరమహితుండవును ముఖ్య బంధుఁడవగుటన్ 13

క. నిన్నొ మెడుఁయేలిక నీ
కన్నను బదిరెట్లువన్నె గలయొక గోరన్
మన్ననల తోడఁ బెంచుచు
నున్నాఁడఁట సంతతంబు నుత్సాహమునన్ 14

ఆ. తేనెలొల్కుదాని తియ్యనిపల్కులు
చిత్తమలరఁజేయఁ జెలిమిమరచి
నెనరొకింతలేక నినుదానికెర వెట్టె
నెంచినాఁడఁటనిను బెంచు రేడు 15

క. చిన్నప్పటినుండియు నే
నిన్నెరుఁగుదు నీవునన్ను నెరుగవులవమున్
జిన్నవగుటగావుననిది
విన్నప్పటినుండి జాలి విడువదునన్నున్ 16

క. నాపలుకులు నిక్కంబులు
పాపపుదొరచేత భంగ పడెదవుసుమ్మా
పాపడ వేమియునెరుగవ
యోపాపము పదిలమనుచు నొగిబోధించెన్ 17

క. కనకచటక మామాటలు
వినుచునచటఁ గొంతసేపు విరులనుసరగన్
గొని తెచ్చియిడకతడసినఁ
దనమనమున దొరకువిసుగు దలపొడముటయున్ 18

క. బంగరుపిచ్చుక చెంగలి
చెంగకెలుంగెత్తి యరచు చిరజీవింగిం
కంగని తనమోదమునకు
భంగంబిదె తెచ్చెననుచు భావించివడిన్ 19

క. ఒకమంటి యొండఁగొనివిం
టికొనకు సంధించి కాకి నేసినగురిత
ప్పక యేగిదాని మొకమున
నొకచో నదితగిలి మూర్ఛ నొందెనడలుచున్ 20

క. కొంతవడికిదెలిసి కొనిలేచియాత్మలో
దనదుచెడుగుణంబె తన్ను జెరిచె
ననుచు బరితపించుచును వేగజనుదెంచె
వాయసంబునిజని వాసమునకు 21

ఫలితార్థము.

తే. పరుల సౌఖ్యములనుజూచి భావమెరియ
నోర్వజాలనికన్యక యుర్విలోన
గరిత! బంగరుపిచ్చుక గాంచియోర్వ
లేని చెడుకాకివలె గడు హానిజెందు 22

౨ వ కథ. డేగలు—కప్పలు.

క. అమల జలసమృద్ధంబై
కమలకు ముదపుండరీక కల్హారముఖో

త్తమ సుమవిలసితమై హం
సమఘపయుత మగుచు నొక్క సరసలరారున్ 1

ఆ. అక్కొలంకుగట్టు నందొక్క చెట్టుపై
గవదొలంగకయె తడవులనుండి
గలహమనెడుమాట కలనైన నెరుగక
న్యోన్యమైత్రి డేగ లుండురెండు 2

క. అందొక్క డేగ యొకదిన
మందొక్క స్థలంబునుండి మాంసపుఖండం
బుందెచ్చి యేకతంబున
విందుగుడుచుచుండెనట్టి వేళనుసరగన్ 3

క. రెండవది వచ్చితనకిడ
కుండగ నీడేగమెసవు చుండెబలల మొ
క్కండని మెండగుచలమెద
నిండగ దీనికిదిదక్క నిత్తునెయనుచున్ 4

క. అలుకందటుకున బలలశ
కలము బెనగికొని తింగ గడగు నెడన్ బల్
చలమొలయ మొదటిడేగయు
గలహమునకు రేగిదాని గైకొనెవడిగన్ 5

క. అంతట రెండవడేగయు
బంతంబున గదిసిదాని పైబడికాయం
బంతయును శితనఖంబుల
నింతింతలు గాగజీల్చె నంతయుగింకన్ 6

క. మెకమెక పాటున వెనుదీ
యక ముక్కులబొడుచుకొనుచ హాంకృతితోజీ
రుకొనుచు నఖముల బలుగతు

లొకటికొకటి పోరుచుండె హుంకృతులెసగన్ 7

ఆ. ఈవినోదమెల్ల నీక్షించిలోచనో
త్సవ మొనర్చుకొనసెవలదలంచి
చెరువువెడలివచ్చి చిరుకప్పలొకకొన్ని
చూచుచుండెగరము జోద్యముగను 8

తే. అంతటను డేగలామాంస మాత్రముననను
వాటముగ బల్మినొకదాని నోటినుండి
యొకటి లాగికొన్వేళ గ్రిం దికినిజారి
పలల మాచిన్ని కప్పల పైనిబడియె
డేగలును గ్రిందికినివ్రాలి వేగిరమున 9

క. అఱచుచు గఱచుచు వెఱచుచు
బఱమమ ఘుఱమచునుమరల బఱతెంచుచొడల్
విఱచుచు జఱచుచు బోరుచు
నెఱచిగొనుచు జెట్టుమీది కేగెన్ వేగన్ 10

తే. చిత్రమును జూచుచుండిన చిరుతకప్ప
లెల్ల దమమీదబడిన యా యెఱచియొక్క
గట్టితెమ్ముకను గరడు గట్టిమిగుల
బరువుగానుండుటయును దాని పాటునకును 11

తే. ఒడలు చిదుగుటచే గొన్నియు గడుఃవాడి
గలుగు డేగల కాలిగోళులపదలను
నలిగికొన్నియునపుడు ప్రాణావశిష్ట
ములగుచుమరల దమయిర వులకుజనియె 12

ఫలితార్థము.

తే. కాన నిరుగుపొరుగువారు కలహమాడు
చుండగాజూచి యద్దాని నుడుపశక్తి

లేనివెలదులు వేడ్కకై వానిజూడ
బోవరాదెన్నఁడును మించు బోణులార! 13

౩ వ కథ. నక్క—కోతి.

క. సకల మృగనికరవిహార
ప్రకరాంచితమై సదానివాసార్హంబై
ప్రకటసరిత్తరు యుతమై
యొకానొక యరణ్యమొప్పు నొకయెడనుర్విన్ 1

ఆ. అట్టికాననమునయందొక్కపొదనాడు
నక్కయొకటి కొన్ని నాళ్లవెనుక
మాయమాటలకును మంచిజిత్తులకును
వాసమగుచు దానివాసముండు 2

తే. ప్రొద్దుపొడవకమునులేచి పొట్టచేత
బట్టికొనిపోయి యెందేని బక్కజంతు
వెదురయినఁబట్టి హింసించి వెక్కసముగ
దినుచు తృప్తిఁగైకొనుననుదినమునక్క 3

క. ఈగతిని గొంతకాలం
బేగఁగ గోమాయువునకు హింసాఫలమో
నాఁగను రోగమొదవెదు
రాగత మెవ్వరికిబనికి రాదెన్నటికిన్ 4

తే. అంతకంతకు నధికమై యక్కురుజయు
బెట్టిదములగు బాధల బెట్టుటయును
దిరుగబసలేమి మాంసము దొరకమియును
నాడు నాటికి జిక్కనానాడు నక్క 5

తే. ఇట్లు కృశియించివైద్యుల యింటికేగి

వినయమున దనరుగ్మత విన్నవింప
రక్తబలమునకై వెజ్జు లందరేక
రీతి నౌషధమును జెప్పి రిట్టులనుచు 6
తే. రేపకడ గోతిపిల్లల లేతమాంస
మెట్టులేని సంపాదించి యిచ్చుదీర
దప్పక భుజింపుమొక్కమండలము దనము
లనినజంబుక మాత్మలో హర్షమొంది 7
తే. త్రాగగోరెను క్షీరముల్ రోగివైశ్య
లాగతికి సమ్మతించిరన్నట్లు నేను
పండె నాపుణ్యములుమది వలచినట్టి
కోతిమాంసమె మందయ్యె గోర్కెదీరె 8
క. అనియనుకొనుచును ముదమున
మునుగుచు దేలుచును మాంస మునకై విపిన
మ్మున నల్గడ లన్నెమకగ
బనివడి చనియొకయెడ నొక ఫలవృక్షంబున్ 9
ఆ. ఆశ్రయించియున్న యట్టిపిల్లలగోతి
నొక్కదానిగాంచి నిక్కమట్లు
కల్లచెలిమిచేసి కాపురంబుండెనా
చెట్టుచాయలందు జెట్టనక్క 10
క. ఎన్నడులేనిది తనతో
జెన్నుగనీమాయనక్క స్నేహించువిధం
బెన్నగ గారణమేమో
యున్నదనుచు గోతియాత్మ నూహించికడున్ 11
తే. సందియము భయమునుమది సందడింప
దనదుపిల్లలతోడ భద్రముగ జెట్టు

మీఁద నేయుండినక్కకు సాదరమున
మాయమాటలాసంగుచు మసలుచుండె 12

తే. లోకమునవానరములెల్లఁ బ్రాకటముగఁ
బ్రీతిబిడ్డలఁబొత్తిళ్లఁ బెట్టుకొనిచ
రించుటసహజముగుటగో రికసులువుగ
నక్కనెరవేర్చుకొనవీలు చిక్కదయ్యె. 13

క. ఈగతినిగొంతకాలము
జాగగుటకునక్కమదిని సైపకకోర్కెన్
వేగిరమునఁదీర్చుకొనఁగ
బాగుగఁదలపోసియొకయు పాయముఁబన్నెన్ 14

తే. నక్కయిట్లనునక్కరో! నిక్కముగను
భూతదయఁబూనిపాపువు భూతహింస
మానిశవములమాత్రమె మమతనమలు
శాంతుఁడగునన్ను నొకసారి సాదరమున 15

తే. నీదుకౌగిటఁజేర్చిమ న్నించితేనె
లోలుపతియ్యనిపలుకులు బలికిమనల
వాస్తవపునేస్తమునకును వన్నె వెట్ట
వాయనుచువేడెమాయగో మాయువపుడు 16

క. ఆమాటలనించుకయే
దోమర్మంబున్నయట్లు తోఁచియథార్థం
బామెయినెరుంగగోరియు
గోమాయువుగాంచియిట్లు కోతివచించెన్ 17

తే. మిత్రమా! నాదుపొత్తిట మేనుమరచి
నిదురనొందెడుబిడ్డలనిదిగొ చిగురు
సెజ్జఁబవళింపజేసిచె చ్చెరనెవత్తు

గానదయయుంచి తాళుమా క్షణము సేపు 18

క. ఆమాటలు వినినంతనె
గోమాయువు నెత్తుచెదుట కనునపుడెంతే
దామదిఁగటకటఁబడి శా
ఖామృగమును గాంచి పలికెఁ గడుదైన్యముగన్ 19

తే. ప్రాణమిత్రమబిడ్డల వాపుదనము
చేతఁజిరకాలముగనుశుష్కించియున్న
దానదయచేసి నీదుపుత్రకుల జూపు
మొక్కసారి మదీయ నేత్రోత్సవముగ 20

క. అనిమరిమరిఁదను బ్రతిమా
లినమాయులనక్కజిత్తు లెల్లనెరిగి మె
ల్లనవానరమల్లనన
క్కనుఁగనుఁగొని యిట్టులనియెఁ గడుయుక్తముగన్ 21

తే. ఓసృగాలమ! నీగభీరోక్తులువిని
భయముచేద్రుళ్లిపడుచున్న వకటయింత
పిన్నకూనలు నీబోటి పెన్మైకముల
నిప్పుడీక్షింపగాజాల వింతనిజము 22

తే. ఇంకనొక్కటివినుమిప్పు డేను నాదు
కూనలకుఁబాలొసఁగవలెఁ గానమనల
నెయ్యమునుజిత్తమందుంచి నీదుపనుల
మీఁదవేగమె పోయిరమ్మెచటికైన 23

క. అని నేరుపునజవాబి
చ్చిననాశాభంగిమొంది చెచ్చెరఁదనవ
చ్చినదారినె చటకేనియుఁ
జనెఁజేయునదేమిలేక జంబుకమంతన్ 24

ఫలితార్థము.

తే. కైతవస్నేహ మొనరించి ఘాతచేయు
కుచ్ఛితులపెనుమాయలఁ గూలఁబడక
మెలఁత! కడుజాగరూకత మెలఁగవలయు
నక్రుచేభంగపడని వానరముభంగి

౮ వ కథ. కాపు. ఎద్దు.

ఆ. కాపువాడొకండొ కప్పుడుతనవ్యవ
సాయపుంబనులనుఁ జేయుటకును
సంతకరుగుదెంచి సరగునఁగొనితెచ్చె
వెలయొసంగిమూడు వృషభములను.

ఆ. వానిలోననొకటి గానుగుటెద్దును
నొకటిగోనెటెద్దు నొకటిగంగి
రెద్దునైతనతన యెకిమీండ్రచేతను
విక్రయింపబడినవి క్రమముగను.

తే. కాపువాడంతదనపాలి కాపువాండ్ర
కపుడెయామూడుగిత్తల నప్పగించి
పనులుసరిగ మూడెడ్లచే గొనుడటంచు
నానతియొసంగియెందేని నరిగెనతడు

తే. పాలికాపులువానిచేఁ బనులుగొనెడు
నెడలగోనెటెద్దునుగాన్గు టెద్దునునది
వరకెపాటొందనలవాటు పడినవగుట
చేతయుక్తముగాఁబనుల్ చేయజొచ్చె

తే. మూడవదియగుగంగెద్దు మొదటినుండి

యించుకంతయుఁగష్టము లెరుగకుంట
దోడిపాటివృషభముల తోటిసరిగ
జేయజాలకయిటుతల పోయదొడఁగె 5

తే. ఇలనుజనియించినదిమొద లింతదనుక
నిట్టిమోటుపనులోకింత యేనినెన్న
డైననేనెరుగుదునెబల్ హాయిగాఁగ
నతులసౌఖ్యములనుభవించితినిగాని 6

తే. వింతరంగులపుట్టముల్ వేసుదాల్చి
కొమ్ములకు మేలివన్నెల నెమ్మికుంచె
గములుజుట్టికొనియు వెలగలనగలను
బెట్టుకొనియును సేవకుల్ చుట్టుముట్టి 7

క. నలువుగనుఁదూర్యనాదం
బులుమిన్నునుముట్టఁజెలగి మ్రోయింపుచునన్
బలువిధములనగ్గింపుచు
వెలయగజూపరకుగరము వ్రేగైతోపన్ 8

తే. కేలుగవఫాలతలమున గీలుకొలిపి
దాసులందరుమ్రొక్కఁవి లాసమెసగ
లాస్యమును జేయుచునుమహా రాజువలెను
రాజవీధులవిహరింతు రాజసమున 9

తే. కష్టపడిసౌఖ్యపడవచ్చు గానిసౌఖ్య
మొందియెవరికిగష్టంబు లందరాదు
తనివితీరంగభోగమ్ము లనుభవించి
యిట్టిదురవస్థనిప్పుడే నెట్టులోర్తు 10

ఆ. ఇంతబ్రతుకుబ్రతికి యింటివెనుకఁజచ్చె
నన్నయట్లుపొలము దున్నుపనికి

నమ్మియుంటినేని నాథునకుసరి
వారిలోపల దలవంపుకాదె 11

క. కానీ యేలాగడువక
మానునెచూతామటంచు మానసమునదా
మానకతల పోయుచుసుం
త్రైనను బనిసేయకుండె నతిమూర్ఖతచేన్ 12

గీ. ఇట్టులెంతేని రాయసం బుట్టిపడగ
దన్న కేమానమును దాల్చి మిన్నకున్న
గంగిరెడ్డునుగని పాలి కాపులెల్ల
బొలముదున్నింపదలచి దా పునకువచ్చి 13

క. మూపున మెల్లన నాగలి
మోపంగా బోవనొక్క మొగిబోడుచుచు బల్
కోపమున అంకెలిడుచును
గాపులనందరిబికాపి కలుగావించెన్ 14

ఆ. అంతగంగిరెడ్డు స్వాధీనమును జేసి
కొనగలేక వాడు కొడువయొద్ద
చేత నెల్లబనులు జేయించుకొనినాటి
మాపుయింటికరిగి కాపుకనిరి 15

క. అయ్యాయొక్కడి యెద్దో
దయ్యమువలెనొకటిమనకు దాపురమయ్యెన్
చయ్యన నేటిదినము మీ
రొయ్యనగొని తెచ్చినట్టి యుక్తుంబులలోన్ 16

క. అయ్యెద్దునుదున్నింపగ
జయ్యనదరి జేరుమమ్ము జావగబాడిచెన్
వెయ్యిగతులమమ్మెంచిన

దయ్యాలు చెప్పంగజాల మావెతలెల్లన్ 17

క. వెయ్యేటికినయ్యెద్దును
నెయ్యేడకో పంపివిక్ర యించెదమంచుం
గుయ్యిడినగాపునవ్వుచు
దియ్యమ్మునదనదుకమ్మ తీండ్రకుననియెన్ 18

గీ. మత్తగిల్లినగిత్తను మెత్తజేయ
జాలకమ్మెదమనెడుమీ బేలతనము
సానబట్టకమాసిన మానికంబు
గవ్వలకువెలబోసిన కరణిగాదె 19

గీ. ఇట్లు కమతమువారిజీ వాట్లువెట్టి
భూమియజమానిమరునాడు పొలమునకును
మూడుగిబ్బలదోడ్కొని పోయిమరల
నఱకలనుబూన్చిదున్నించు నవసరమున 20

గీ. మొదలిరెండునుయజమాని మొదలబూని
జేనిపనులెల్లజూరుకుగా జేయుటయును
మూడవదిపనిచేయక మునుపటివలె
గంటగించుటయునుదన కంటగనియె 21

గీ. కనియుయజమానియెంతేని గినుకబూని
పెద్దదుడ్డులతో దాని బిట్టుమోది
మీకుస్వాధీనమగుదాక మేతదీని
కిడకుడనియానదనకమ్మ తీండ్రకిడియె 22

క. వారునుదక్కినయెడ్లకు
హారముబూర్ణముగనిడుచు నధిపతియాజ్ఞా
కారణముగ గంగెద్దుకు
హారముగొన్నాళ్లువెట్ట నైరిచలమునన్ 23

గీ. గంగిరెద్దుమూన్నాళ్లకు గడుగ్రుశించి
లేచుటకునైనసత్తువ లేనిదైత
నంతదన తెల్వి లేమిచే నింతపుట్టు
మునుకదాపురమయ్యెనం చును నెరింగి 24
గీ. మిగులతనమూర్ఖతకుమది వగలబొగిలి
బుద్ధిదెచ్చుకొనియునాడు మొదలుతనదు
తోటియెడ్లతో బాటుగ బాటువడుచు
బాలికాపులమన్నన బడయుచుండె 25

ఫలితార్థము

ఆ. ఓర్పుతోడుత బనులొనరింపనొల్లని
యింతికాపువాని యెద్దువలెను
విభునిచేతగరము వెతనొందుగానగ
ర్వమునబ్రాలుమాల రాదుసఖులు 26

౫వ కథ. సాధుగుర్రము మోటుగుఱ్ఱము.

క. ఒకమనుజుడశ్వములవ
ర్తకమును జేయంగదలచి దవ్వులగలసం
తకుబోయి వెలయొసగి శా
బకములరెండిటిని దెచ్చె బాగగువానిన్ 1
క. తెచ్చికడుపారనిచ్చలు
బచ్చికయునువలయురీతి బలుగగ్గిల్లన్
మెచ్చికడుబ్రీతినిచ్చుచు
మచ్చికమెయిమేపెనొన్ని మాసములంతన్ 2
క. బలముచుమదమునునూపును
గలవైచక్కందనంబు గలిగినవైని

చ్ఛలుబెసఁగఁదుండెకష్టుఁ
దిలకించినవారియాస దీర్ఘముగాఁగన్ 3

క. తదనంతరమునఁగుఱ్ఱపు
గొదమలకునువిద్యగీలు గొలిపినలాభం
బొదవునధికముగదనకని
మదివర్తకుఁడెంచియొక్క మంచిదినమునన్ 4

క. జీతముబత్తెమునిడియొక
రౌతునుబిలిపించికొదమ లనుజూపికడున్
లేతవిశిక్షులకోర్వవు
భీతినుడిపివల్గనముల భీతిగరప్రుమా 5

ఆ. అనుచుఁబ్రీతితోడ నప్పగించినమంచి
దనుచునశ్వములను నల్లదట్టి
చేతనిమిరియాశ్వ శిక్షకుండొకదాని
బట్టికళ్లియంబు వెట్టియెక్కి 6

తే. మేలినడకలనెల్లను మెల్లమెల్ల
గొన్ని సైగలచేబలుకులనుగొన్ని
కొన్ని గురుతులచేమరి కొన్ని కొన్ని
తెరగులనుగరపుటయున త్తెరగులెల్ల 7

క. అతిసులువుగ్రహియించుచు
మతినెరిగినవాని హయముమరువకభయమున్
గుతుకముజతపడనేరిచె
గతిపయదివసములకశ్వ గతులెల్లదగన్ 8

క. తక్కినతురగముశిక్షకు
డెక్కినతత్తొమందెయతని నిలద్రోచివెసన్
దిక్కులవియసకిలింపుచు

ద్రొక్కి కరచి తన్ని పఱచె క్రోధం బడరన్

క. అక్కాణికి రేవంతుం
డక్కజపడి పట్టి సాహ సాయత్తుండై
కక్కులకళ్లెము దగిలిచి
గ్రక్కున నశ్వంబు నెక్కి కడు జాగ్రతగన్

క. నడపింపగ నుంకింపగ
నడువక కడుజడుపుతనము నంబున బాడమున్
వెడగు హయ మశ్వశిక్షకు
గడగడ వడకించి వెడగు గతి బరుగిడుచున్

గీ. పురము నాలుగు వీధులు తిరిగి తిరిగి
యొక్క యెడ నొక్క చెట్టున నొక్క పట్టి
యెమ్ములన్నియు విరిగి చూర్ణమ్ముగాగ
రాచి భూతలమున బడ వైచె మరల

ఆ. కడను జావు తప్పి కన్ను లొట్టై గాశ్వ
పాలకుండు తనదు బాటజనియె
మత్తగిల్లి గుఱ్ఱ మంతకంతకు నేరి
లెక్కఁ గొనక సంచరింపుచుండె

గీ. ఇట్లు కతిపయ మాసమ్ము లేగ వెనుక
వర్తకుని యొద్ద మేలియశ్వంబొకండు
కలదను వదంతి యొక్కటి కలిగి యెల్ల
యెడల వ్యాపించె వార్త పురములోన

క. ధనికుఁ డొక డావదంతిని
విని వర్తకు డడిగినంత వెలయిచ్చి హయం
బును దోడ్కొని చని తన సా
హిణముల కన్న నగరంబు హితమొసగంగన్

వారువమునుసారెసెనను
వారము నారయుచు గారవమునిర్ణయమిం
పారనుదయాస్తమయముల
స్వారికిబూన్చుచును బ్రేమ సమధికముగఁడుఁ 16

జానగురతనపుఁగళ్లెము
మానికములవాగెపట్ట మయమునువజ్రా
లీనెడుపల్లమునీలా
లానినమేలంకెవన్ని యలునుహారాయలుగఁ 17

రంగారుమేలిజలతా
రంగీలుహొరంగుగా,దు రంగమునరుతఁ
బంగారుతొడవులెంతే
సింగారమెసంగఁగఁగయి సేయించునొగిఁ 18

అఖిలసౌఖ్యములను ననుభవించుచునుండె
నట్లువిద్యనేర్చి నట్టిహయము
దుండగమునఁనున్న రెండవవాజినొ
క్కరునుఁగొనరుచిల్లి గవ్వకైన 19

అంతఁదురంగమునతఁడొక
సంతకుఁగొని పోయియొక్క చాకలికినినొ
క్కింతవెలకమ్మివచ్చెదు
రంతపుధినశముభువిన లంఘ్యంబుగదా! 20

తిన్నగా మేతలేమిచే నెన్నగాని
పాటుచేతనుఁదొల్లింటి పాటవంబు
చెడిదినంబులవెంబడిఁ జిక్కిచిక్కి
కరముఱూపునగుఱ్ఱము గాడిదయ్యె 21

మూటలనురేపుమాపును మోసిమోసి

కాయమంతయుఁ గాయలు కాచికాచి
మిగులఁ దనమూర్ఖతకుమది వగచివగచి
మోటుగుఱ్ఱముకడుఁ గష్ట మొందుచుండె

ఫలితార్థము.

ఆ. విద్య నేర్చినట్టి వెలది సౌఖ్యముఁ జెందుఁ
గుతలమందుసాధు గుఱ్ఱమట్లు
చదువెఱుంగనట్టి మదవతిజగతిపై
గోడుఁ జెందు మోటు గుఱ్ఱమట్లు

౧౬ వ కథ. కోమటి. కొడుకులు.

క. ధనికుఁడగు వైశ్యుఁడొక్కఁడు
తనమరణసమయమునందుఁ దనముప్వురునం
దనులకునుఁ దనకుఁగలిగిన
ధనమెల్లసమముగనిచ్చి తగనిట్లనియెన్

క. ధనసంపాదనమేరికి
ఘనతరకష్టంబుగానఁ గడుజాగ్రత్తఁగా
కొనిదుర్వ్యయంబు సేయక
ధనమునుఁగాపాడుకొనఁగఁ దగుసుతులారా

గీ. దానధర్మంబులనుఁ జేయు తరినినైన
నొడలెఱుంగనిబత్తిచే నెద్దనున్న
విత్తమెల్లనుఁ జూరగా విడువరాదు
కొంచెమేనియుఁ గూర్చక కుడువరాదు

గీ. నరుఁడు గడియించినట్టిధనంబులోన
నొక్కపాలుభుజింపుచు నొక్కపాలు
యోగ్యదానముల్ చేయుచు నొక్కపాలు

నయమునననిల్పఁజేయుచుం డంగవలయు 4

౫. పుత్రకులకిట్లుజనకుండు బోధచేసి
కాలధర్మమునొందెనా బాలకులును
జేయుచుండిరితమతండ్రి చెప్పినట్టి
సారతరధర్మములశిర సావహించి 5

౬. పాడితప్పక, కూర్చుట పాత్రులైన
యర్థులకుశక్తికొలఁదిని నర్థమిడుట
సత్క్రియాపరులగుటను సత్వరమున
నర్థమభివృద్ధియయ్యెబే హారులకును 6

౭. తదనంతరమున జ్యేష్ఠుడు
మదమునఁదనతండ్రియాజ్ఞ మరచిలవంబున్
సదసద్వివేక మెరుఁగక
కుదురింతయులేనిఖలులఁ గూడితిరుగుచున్ 7

౮. ఒకపరిసొగటాలాడుమ
రొకమరిచతురంగమాడు నొకమారుజూదం
బొకసారినెత్తమాడును
కొకపందెంబునకునోడు నొకవేరూకల్ 8

౯. లంజలఁగూడునుకల్లును
గంజాయియుఁద్రాగుమృగఖగములనదయతన్
భంజించిమాంసముభుజిం
చుంజుట్టాలంద్యజించు సుజనులనొంచున్ 9

౧౦. ఈతీరునజరియించుచు
జేతంగలయర్థమెల్లఁ జెల్లినవెనుకన్
ఘాతకుడై చోరకుడై
వీతభయుండైచరించు వీథులయందున్ 10

తే. దొంగతనమున కొక్కనాఁ డొక్కచోటి
కరిగి యట వారిచేఁ జిక్కి యపుడె యాతఁ
డొక్కకారాగృహంబునం దుంచఁ బడియె
జార, చోరత్వములు దాప శక్య మగునె! 11

ఆ. వానిసోదరుండు దానకర్ణుం డని
ఖ్యాతి వడయ వలయుఁ గాక యనుచుఁ
గ్రిందు మీఁదుఁ దెలియ కే రొక్క మంతయు
సెలవు చేయు చుండెఁ గొలఁది లేక. 12

తే. అటుల జరుగుచు నున్నట్టి యవసరమునఁ
జక్కఁదనమున కిక్కయై సద్గుణముల
దొంతి యై చెలువల మేలు బంతి యనఁగ
నతని కానందముగ నొక్కసుత జనించె. 13

క. బాలకులు లేకపోవుట
బాలిక యో ర్తగుట గురులు బాళినిఁ బెంపన్
బాలిక బాలకళానిధి
పోలిక నానాఁట వృద్ధిఁ బొందుచు నుండెన్. 14

ఆ. బాలికామణికినిఁ బరిణయప్రాయంబు
వచ్చె నంతఁ దగినవరున కీయఁ
దలఁచి బయలుదేరి తండ్రి బత్నీక్షుతో
దేశదేశములనుఁ దిరుగఁ దిరుగ. 15

క. చక్కఁదనమ్మును మిక్కిలి
రొక్కము బ త్తెలివితేఁటలునుఁ గలిగినవాఁ
డొక్కఁడును వణిక్కులలో
నిక్కమ్ముగఁ జిక్కఁ డయ్యె నిక్కుతలమునన్. 16

తే. కన్నియకు సాటి వచ్చుమగండు దొరక
మికి వగచి తండ్రి యెట్టకేలకును నొక్క-
ధనము గలిగిన మరి చాల దా యటంచు
నొక్క-కోటీశ్వరునిఁ గాంచి యుత్సుకమున. 17

క. మీతో వియ్యము నందఁగ
నే తెంచితి మీదుసుతున కిచ్చెద సుగుణో
పేతను నాకూఁతును మీ
రీతెఱఁగున కిప్పుడు కూర్మి నీ కొనవలయున్. 18

ఆ. అనుచుఁ బ్రస్తుతించి యాతనియనుమతిఁ
బడసి కౌతుకమున వెడలి యింటి
కేగి భార్యతోడ నీసమాచారముఁ
జెప్పి పెండ్లిపనులు సిద్ధపరచి. 19

ఆ. చేయఁ బోయి పెండ్లి సేతునా యింక నా
కింతకంటె వేడ్క-యొద్ది కలదు
సొమ్ము లన్ని యిపుడె వమ్ము గానిమ్ము ధ
నాఢ్యుతోడ వియ్య మందఁ గంటి. 20

ఆ. అనుచు నాత్మలోన నానంద పడి తల
విరియఁ బోసి తనదువిత్త మెల్లఁ
గట్నములకుఁ గానుకలకునుఁ దాళమే
ళముల కాస్తభోజనములక్రింద. 21

తే. విప్రసంభావనలక్రింద వెచ్చపెట్టి
బాలికకుఁ బెండ్లి బహువైభవముగఁ జేసి
స్నేహితులుఁ జుట్టములు నిండ్లు సేరుకొనెడు
వరకె కన్యాప్రదాత దివాలఁ దీసె. 22

ఆ. చిన్నవాఁడు తండ్రి చెప్పినబుద్ధులు
మనసునందు నిల్పి యనయ మట్లు
చేయుచుండి సకలశ్రేయంబు లొందుచుఁ
గాల మతిసుఖముగఁ గడపు చుండె. 23

ఫలితార్థము.

తే. కాన దానములనుఁ జేయు కాలమందు
నైన ఘనకార్యముల పట్ల నైనఁ గాని
వెలఁదిరో! కీర్తికై తల విరియఁ బోయ
కాయము నెఱిఁగి వ్యయముఁ జేయంగ వలయు. 24

౭-వ కథ. చీమ, చందమామ.

క. కల దొకకాసారము ని
ర్మలజలయుత మై విమలకమలవిలసిత మై
జలచరసంసేవిత మై
కలహంసప్రముఖకలిత ఖగకులరుత మై. 1

ఆ. దానితీరమందుఁ దనరు నొక్కరసాల
భూరుహంబు దాని మూలమందుఁ
బెద్దపుట్ట వెట్టి వేనవేలు పిపీలి
కంబు లుండు నందుఁ గాపురంబు. 2

తే. అంతఁ గొన్నాళ్లు సనినయనంతరమున
సకలజంతువులకును దాపకరమును వి
దాహకరమును నైన నిదాఘదినము
లరుగుదెంచె నాగ్రీష్మకాలంబునందు, 3

క. పగ లెల్ల వేఁడిగాడుపు
సెగలకుఁ గడు నలసి సొలసి చీమలగమి మె
ల్లగఁ దరలె నొకదినంబున
జగతికి సంజతఱిఁ గరముఁ జల్లఁదనముకై. 4

తే. నాఁడు పున్నమ యగుట నందముగ లోక
మెల్లెడలఁ బాలగచ్చు చేయించినట్లుఁ
బిండి చల్లినగతి భువి నిండి యుండెఁ
బండువెన్నెల కన్నులపండు వగుచు. 5

క. వెలయఁగ మలయాచలమునఁ
గలచలువనుఁ గూడి మాడి కైరవగంధం
బులఁ గొల్లలాడి సరసీ
సలిలంబుల నోలలాడి శైత్యకరుం డై. 6

తే. మందముగ వీచు చుండెను మారుతుండు
నఖిలజీవంబులును హాయి హాయి యనుచు
సంతసం బందు చుండె నాసమయమందు
స్వేచ్ఛగా విహరించుచుఁ జీమ లెల్ల. 7

ఆ. చల్లగాలిచేతఁ జంద్రికచే సేదఁ
దేరి యెల్లయెడలుఁ దేరి పారఁ
జూచు నంతఁ దోఁచె లోచనమ్ములకును
స్మరుని మేనమామ చందమామ. 8

ఆ. చీమ లెల్ల నపుడు సోము సోయగమునుఁ
జూచి యాత్మ లందుఁ జోద్య మంది
యతనిశీతలతకు నాశ్చర్యమునుఁ జెంది
మెచ్చె నెదల మోద మెచ్చరింప. 9

ఆ. ఆపిపీలికంబులం దొక్కచిరుచీమ
పలికె నిట్లు తక్కువానితోడ
మాటిమాటికిఁ దనమానసంబునఁ గుతూ
హలము పొంగి పొరల నతిరయమున. 10

క. ఈతనిచేఁ గద నానా
భూతవ్రాతములు గ్రీష్మమునఁ జండకర
స్ఫీతాతపమున డస్సియుఁ
జేతోమోదమున మరల జీవముఁ గనుటల్. 11

తే. చూడ ఖేచరుఁ డయ్యు నీసొగసుకాఁడు
చూపరమనంబులఁ గరంచు చున్నవాఁడు
చాలదూరస్థుఁ డయ్యు నీశైత్యకరుఁడు
చల్లదన మిచ్చుచున్నాఁడు జగతి కహహ! 12

క. బళిరే! దవ్వుల నుండియె
బలు వగుఁదాపముల నెల్లఁ బాపఁగఁ గలయీ
చలువలదొరచెంగటఁ గల
చలువకు విలువయునుఁ గలదె చర్చింపంగాన్. 13

ఆ. తివిరి యొక్కసారి దివి కేగి చంద్రుని
ముద్దుగారు నవ్వు మోముఁ దమ్మి
మించుటద్దములను మించుఁ జెక్కులు ముద్దు
లాడఁ దలఁతు నాతలంపునందు. 14

క. నాకోరిక యేతీరునఁ
జేకూరు నటంచు వెరవుఁ జింతింతు మదిన్
మీ కేరి కైనఁ దోఁచిన
నా కెఱుఁగఁగఁ జెపుఁడు సకరుణముగా ననినన్. 15

క. ఎకసక్కెయమ్ము లాడుచు
వికవిక మని నవ్వి యాపిపీలిక లాచీ
మకు నని యె నక్కజంబున
నకటకటా! యాత్మశక్తి నారయవలదే. 16

ఆ. ఆత్మశక్తి నించుకంతైన నెఱుఁగక
చేయఁగూడ దెట్టిచేత లైన
“జంబుకం బదేడ స్వర్గలోక మదేడ
చీమయేడ చందమామయేడ. 17

క. ఎవ రైన నిట్టికోరిక
భువిఁ గోరినవారు గలరె ము న్నెపు డైనన్
తివిరిన గొంతెమకోరుకు
లవుఁగా కిటువంటితలఁపు లవి చేకురునే! 18

తే. ఊర కాయాసపడ నేల యుడుగు మిట్టి
పిచ్చితలఁ పెన్నఁడునుఁ దలపెట్టఁబోకు
మందరానిఫలంబు సుమ్మా! యటంచు
నింక నేమేమొ చెప్ప నూహించునెడను. 19

తే. ఆచిరుతచీమ యాచీమ లాడునట్టి
పలుకులకు నడ్డమై యిట్లు పలుకఁ దొడఁగె
“సాహసేలక్ష్మి” యంచును “సాధనమునఁ
బనులు సమకూరు” నంచునుఁ బలుక వినమె! 20

క. అచలమతి నారుపాళు లు
పచరించిన నొక్కపాలు భగవంతుండే
రచియించు “సప్తమం దై
వచింత” మ్మనుపురాణవచనము వినమే! 21

ఆ. తాల్మి గలిగి పట్టుదలతోడఁ జేసిన
నెంతకార్యమైన నెవరికైనఁ
గరతలామలకము గాదె కార్యఫలంబు
గాన దీని కేను గడఁగుదాన. 22

ఆ. అనుచుఁ దక్షిణమున నచ్చోటఁ గలయట్టి
చెట్టుయొక్కచిట్టచివర నున్న
చిన్నరెమ్మమీఁదఁ జేరి తదేకచి
త్తమునఁ జూచు చుండెఁ గుముదహితుని. 23

తే. అంతటనుఁ దెల్లవారె నయ్యవసరమునఁ
గాలవశమున నొకపెద్దగాలి వీచి
పట్టు వదలి కొలంకులోఁ బడెను చీమ
అవని "శ్రేయాంసివిఘ్నాని" యనఁగ వినమె! 24

క. పడి నీటిమీఁదఁ దేలుచుఁ
గడుధైర్యంబున సమీపకమలంబును నే
ర్పడరంగఁ జేరి మెల్లన
నెడఁదనడలు వోడమి చీమ యి ట్లనుఁ దనలోన్. 25

క. "ఎట్టిచెడుమూర్తమునఁ దల
పెట్టితినో మొట్టమొదటె బెట్టిద మగుని
క్కట్టు వడి చచ్చి బ్రతికితిఁ
గట్టా! యికార్య మెట్టు కాఁగల దొక్కో!" 26

క. వీరిడి నై యాత్రమునన్
రేరాజునుఁ జూచివత్తు నే నిదె యనుచున్
బీరము లాడితి నాసిరి
వారితో నిప్ప డెట్లు చూతు వారిమొగంబుల్. 27

క. ఎది దారి యాకసంబున
కేది నాకు నుపాయ మిప్పు డీకార్యముఁ జే
యుదునా మానుదునా యే
విధమునఁ జనుదాన దివికి విధుసన్నిధికిన్. 28

తే. ఇట్లు చింతించి చింతించి యెట్టకేల
కక్కఱణిసెను ధైర్యము నెదఁ జిక్కఁబట్టి
గణుతి కెక్కెడ నిమ్మేటికార్య మాచ
రించి యని యెంచి మది నిబ్బరించి మించి. 29

తే. "నిపుణమతు లెప్డు విడువరు నిశ్చితార్థ"
మనెడు నుడి బీరు వోకుండఁ బ్రాణ మున్న
యంతదనుకఁ జేసెదఁ గాక! యత్న మనుచు
నుండె చీమ పిదప దైవయోగమునను. 30

క. సారెకును వీణ మీటుచు
నారాయణుఁ బాడుకొనుచు నారదుఁ డపు డా
దారినిఁ బోవుచు నాకా
సారమునం గలుగుసారసములనుఁ గనియెన్. 31

తే. ఆసరస్సున దిగి కొన్నియబ్జములనుఁ
గోసికొని వచ్చె నం దొక్కకుసుమ మందుఁ
దమకమున మకరందంబుఁ ద్రావు చుండె
చిత్రగుణసీమ యగుమన చిన్నిచీమ. 32

క. కోరిక గలిగియొ! ముని ని
ష్కారణకృపఁ జీమకోర్కె సఫలముఁ జేయం
గోరియొ! కా కెందుకొ! పం
కరుహములు చిదిమె నెవ్వరి కెఱుఁగఁగవచ్చున్. 33

తే. ఆవిరులు గొని రయమున నరుగుదెంచి
రజతగిరిరాజమౌళిశిరంబునందుఁ
జెలఁగి యర్చించె భక్తి సంశీలుఁ డగుచు
నారదుఁడు తత్త్వవిద్యావిశారదుండు. 34

తే. అంత నాచీమ చంద్రునిచెంత నుంట
కెంతయును విస్మయం బంది హృదయమునకు
నందరానిబ్రహ్మానంద మంది దైవ
మహిమ గొండాడి పలుమారు రహినిఁ దనదు
తనివి దీరంగఁ జంద్రు ముద్దాడె నపుడు. 35

ఫలితార్థము.

తే. పణఁతిరో! ఘనకార్యంబుపట్ల నైన
వెరపునను వెనుదీయక వెర వెరింగి
చాలపట్టుదలయు సాహసమునుఁ గలిగి
చీమవలెఁ గార్యఫలమునుఁ జెందవలయు. 36

8-వ కథ. బ్రాహ్మణుఁడు, బంగారము.

తే. బీదవాఁడును, బహుకుటుంబియును నైన
బ్రాహ్మణుం డొకఁడొక చిన్నపల్లెయందుఁ
గాపురం బుండి యటను దాదాపునఁ గల
పట్టణంబుల కరుదెంచి ప్రతిదినంబు. 1

తే. ప్రతిగృహంబున యాయావరంబు నడిగి
తండులంబులు గొని తెచ్చి దార కిచ్చి
వేగ వండించి ముందుగా బిడ్డల కిడి
కడమఁ దానును భార్యయుఁ గుడుచుచుండు. 2

క. చాలాకష్టముగా నిటు
కాలముఁ నడుపుచును వాడుకగ నొకనాఁ డా
పాళ్ళఁపువిప్రుఁడు వేకువ
వేళను మేల్కాంచి కాల్యవిధు లొనరిచియున్. 3

తే. యాచనకు నొక్కపురమున కరుగుదెంచి
యచట లభ్యము లైనధాన్యాదికముల
మూటలను మూపునం దిడి మోసికొనుచు
గహనమార్గముననుఁ దనగృహమునకును. 4

ఆ. వెడలి దారిలోన బీరెండచేఁ గాళ్లు
కాల నెత్తి మాడఁ గరము దస్సి
యొడలు కంప మొంద వడి వీచుగాడుపు
సెగల మిగుల నొగిలి దగనుఁ జెంది. 5

ఆ. కాలు గదప శక్తి చాలక యొకచెట్టు
నీడ సొమ్మసిల్లి నిలిచె విప్రుఁ
డంత నొక్కసిద్ధుఁ డతనిభాగ్యమున నా
చేరువను లతాకుటీరమునను. 6

క. ప్రవిమలతపంబుఁ జేసెడు
నవసరమునఁ గనియోఁ గన్నులర విచ్చి ముని
ప్రవరుఁ డవచాటముగ వి
ప్రవరునినుష్ణైత్యతరకృపాపాంగములన్. 7

ఆ. కాంచి సగరఁ జేరఁగా వచ్చి జలములఁ
దెచ్చి యిచ్చి దప్పి దీర్చి కొంత
సేపు మిగులశీతలోపచారంబులు
లిపి భూమిసురునియలపుఁ దీర్చిఁ. 8

తోఁడ నిట్టు లనియె నోవిప్రుఁడ
ృష్టి చేతఁ దెలిసినాఁడ
త మెల్ల నీయందు నిప్పుడు
పాదముచుండెఁ జాల నాకు. 9

నీకు వలయునంతకనక మిచ్చు
నిత్యము నింక నీమందిరమున
సుతులనుఁ గూడి మేల్ సౌఖ్యములను
ంచుచు నుండుము హర్షమునను. 10

ఁ జెప్పి యోగి తనకుటీరములోని
దెంచి యపుడె మరలి వచ్చి
నకు గచ్చకాయంతబంగార
ప్రియముతోఁడ నిట్టు లనియె. 11

చన మైనపిదప
కరుదెంచి మరల మరలఁ బసిండిఁ
పోవుచు నుండుము
చు నుండు మేము నీయెడఁ బ్రీతిఁ. 12

ః జెప్పి సాగ నంపెను సిద్ధుండు
రుని నతఁడు పరమహర్ష
త్వరమున మందిరంబున కేగి
నిఁ బూసగ్రుచ్చినట్టు. 13

త్తాంత మపుడె సాంతముగఁ దెల్పి
ంద్రు నిశ్శేషకజాయమాన
వెరగంది హృత్కమలమందు
ంల నాతని వినుతిఁ జేసి. 14

తే. నాఁడు భోజన మైనయనంతరమున
విపణి కేతెంచి బంగారు విక్రయించి
వలయుసామగ్రిఁ దెచ్చి యవ్వారి గాఁగ
విందులనుఁ గూడి పారుండు విందుఁ గుడిచె. 15

క. ఈసరణి నెంతయును సం
తోసమ్మునఁ గాల మొలిఁ ద్రోయుచు నుండన్
భూసురున కాత్మలోఁ జే
రాస యుదయ మయ్యెఁ గతిపయదినంబులకున్. 16

ఆ. “చెట్టు చెడెడువేళఁ బుట్టుచుండును కుక్క-
మూతిపిందె” లనెడు నీతిరీతి
తపసియొద్ద నున్నతపనీయ మంతయు
నపహరింపఁ దలఁచె నవనిసురుఁడు. 17

తే. ప్రాణదానంబుఁ జేసిన యట్టిపలుకుఁ
బసిఁడి యొసఁగెడుపలుకుఁ దల్పఁ డెదలోన
మునిని వంచించి కనకముఁ గొనఁ దలంచి
పారుఁ డౌర కృతఘ్నుఁ డై పైఁడికతన. 18

తే. కడఁగి గురువుకు బొమ్మ వెట్టెడువడువున
వసుధఁ దన కేడుగడయైన వానికొంపఁ
ద్రవ్వఁ దలపించె నక్కటా! ద్రవ్య మింక
నెట్టిదుష్కృత్యములనుఁ జేయింప దిలను. 19

ఆ. తలఁచి తనదుసతినిఁ బిలచి యేకతమునఁ
జెప్పె నిట్లు తనదుచిత్తవృత్తి
నొసఁగుచున్నవాఁడు యోగి బంగారము
ఫలినంబు మనకు వలసినంత. 20

ఆ. అరయ నెంత కలదో యాతనిగృహమున
నెంతలేక మనకు సంతతంబు
నీయఁ గలుగు పెట్టు లింతింతబంగార
మతని కెట్టు లబ్బె నబ్బురంబు. 21

క. ఈరే యతనికుటీరముఁ
జేరం జని యెల్లయెడలుఁ జెచ్చెర వే గ్రొ
ప్పారంగా శోధించియుఁ
గోరిక గలయంతపసిఁడిఁ గొని యేతెంతున్. 22

ఆ. వలసినంత వైభవంబు రేపటినుండి
యనుభవింపవచ్చు మనము నిజము
దినదినంబుఁ బోయి దీనుండ నై యోగి
నడుగ నేల నాతఁ డిడఁగ నేల. 23

క. ఈగతినిఁ జెప్పఁదొడఁగిన
నాగరితలమిన్న హరహరా యనుచుఁ జెవుల్
వేగిరముగ మూసికొనియు
బాగొప్పఁగ భర్త కనియె భయభక్తులతోన్. 24

క. అరయఁ దమకన్న ధర్మము
తెలుఁగం గలపాటిదాన నే దేవర యి
త్తఱిఁ గోప మిడక విని మది
నరయంగా సారెకును జోహారు లొనర్తున్. 25

క. సంతతము బీదతనమునఁ
జింతిల్లుచుఁ గాపురంబుఁ జేసెదుమన కా
వంత రవంతయు రానీ
కెంతయు దయ నమ్మహాత్ముఁ డిచ్చెడుఁబసిఁడిన్. 26

ఆ. అతనిఁ గనుమొరంగి యావంతబంగార
మేని మనము కొంటిమేని నాతఁ
డెఱిఁగెనేనిఁ గనక మిక నీడు సరి గదా
శాప మిచ్చెనేని నోపగలమె. 27

క. ఆసకును మేర గలదే
యీసరణిని వాసరంబు లేగిన సరిపో
దే సంతతము మనకుఁ జే
రాసవలనఁ గీడు మూడు నన వినలేదే. 28

ఆ. ఇట్లు భార్య చాలహితబోధఁ జేసినఁ
జేటు చేరువగుటఁ జెవుల నిడక
పుడమివేల్పు నాటినడురేయి నడవికి
వెడలి తపసి యున్నయెడకు నరిగి. 29

క. చిటుకుమనకుండ మెల్లన
జటికులమణిచెంగటికిని జని మునివరుఁ డ
ప్పటికిఁ బటుయోగఘటిత
స్ఫుటచిత్తుఁ డగుటకు మదినిఁ బొంగుచు సరగన్. 30

తే. ఋషిగృహంబెల్ల సారెసారెకును వెదకి
వెదకి వేసారి మరి తుట్టతుదకు నెక్క—
చిన్నమం త్రైన బంగారు చిక్కకునిక్క—
మదిని వగచుచు నుండె నాత్మాసురుండు. 31

ఆ. అంతలోనె మునియు ధ్యానంబుఁ జాలించి
కన్నుదోయి విచ్చి కాంచె నెదుర
భూమిసురుని నతఁడు ముని లేచు పెట్టెఁగి భ
యాత్తుఁ డయ్యె నట్టియవసరమున. 32

క. తిట్టక తిమ్మక ముట్టక
కొట్టక నెట్టకయు మదినిఁ గోపింపక తా
నట్టె యదృశ్యుం డై చనె
నెట్టిదొ యమ్మునిమహత్వ మెఱుఁగఁగ వశమే. 33

ఆ. అంత బ్రాహ్మణుఁడును నచ్చోటు నెడఁబాసి
గృహమున కరుదెంచి గృహిణి గాంచి
నడచినకథ కట్టకడదాక నెఱిఁగించి
తనదుబుద్ధిహీనత కిటు వగచె. 34

క. బతిమాలుచు సతి చేసిన
హిత మాలనజేసి చెవుల నిడక కటకటా
మతిమాలినపనిఁ జేసితి
గతిమాలినవాద నైతి గవ్వకు నైనన్. 35

క. ఎంతటిపాపాత్ముఁడనో
సంతసమున నాకుటుంబసంరక్షణ మ
శ్రాంతముఁ గావించుమహా
శాంతుం డగుతపసి కెగ్గు సలిపితిఁ గట్టా. 36

తే. బాగుపడుదు ననుచు బంగార మడిగిన
ట్టిచ్చె గాక యమ్మునీశ్వరుండు
క్షితి నదృష్టవంతుఁ జెఱిచెడువారు న
భాగ్యు బాగుపరచువారు గలరె. 37

ఆ. నాపురాకృతంబు నన్నిట్టి లిడుమల
గుడువ జేయుచుండె విడువఁబోక
బ్రహ్మవ్రాసినట్టివ్రాతనుఁ దప్పింపఁ
దరమె నరుల కైన సురల కైన. 38

క. ధరలో నిరాశ సుఖ మిద్ధు
నిరవంద దురాశ దుఃఖ మిడును “నిరాశా
పరమం సుఖం దురాశా
పరమం దుఃఖ” మనుచుంద్రు పరమమునీంద్రుల్. 39

క. అనుచుం బశ్చాత్తాపం
బునుఁ జెందియు నాటినుండి భూమీసురుఁడున్
మునుపటివలె భిక్షాటన
మునఁ గాలముఁ గష్టముగనుఁ బుచ్చుచు నుండెన్. 40

ఫలితార్థము.

తే. అవనితలమున నత్యాశ యెవరి కైనఁ
జేటుఁ జేయును కావునఁ జెలువలార
దయను భగవంతు డిచ్చిన దానితోనె
చిత్తమందున సంతుష్టిఁ జెందనలయు. 41

9-వ కథ. హంస, కొంగలు.

ఆ. హంస యొకటి పుడమియం దున్నవింతల
నెల్లఁ జూచి పోవ నెడద నిచ్ఛ
వొడమి శీఘ్రగతినిఁ బుడమికి దిగి వచ్చి
సొరిది నెల్లయెడలుఁ జూచు చుండి. 1

క. ఒకనాఁడు వేనవేల్ మేల్
బకములు గలయొకసరోవరమున కరిగి కా
తుకమున నట విహరించుచు
నకలం కానంద మందునవసరమందున్. 2

. అచట సంచరించునట్టికొక్కెరలయం
కొకటి హంసఁ జూచియున్నవాని

తోడ వింతకొంగ తోతెంచె నిట్లు వేగ
రం డటంచుఁ బిలువ రభసమునను.

తే. సరగఁ గొక్కెరలన్నియు నరుగుదెంచి
పండ్లగంపకు మూగెడుపడుచు లట్లు
హంసచుట్టునుఁ జేరి హాస్యంబు లాడఁ
జొచ్చె నొకకొన్నికొంగలు మచ్చరమున.

ఆ. అందు నొక్కకొంగ యను నిట్లు హంసనుఁ
జూచి యెవఁడ వీవు! చోద్య మయ్యెఁ
గాళ్లు మొగము నెరుపు కాపురం బెచ్చోటఁ
జెప్పు మచటఁ గలవిచిత్రములను.

తే. అనినఁ గొక్కెరతోడ ని ట్లనియె హంస
నేను హంసను వాసంబు మానసంబు
బ్రహ్మ కైనను నచటివైభవము నెన్న
నలవి గా దన్న మనబోంట్ల కలవి యగునె!

క. బంగారుజలరుహము లా
రం గారెడుమౌక్తికంబు లారత్నము లా
భృంగీసంగీతము లా
శృంగారము లెల్లఁ జూచియే తీరవలెఁ.

తే. అచటిజలముల[త్రుం]పును నచటిసౌర
భముల పెంపును నచటిపుష్పములయింపు
నచటిమారుతములసొంపు నచటిరాజ
హంసములగుంపు మదులకు హాయి నింపు.

ఆ. అనుచుఁ బొగడుచున్నహంసనుఁ బొడగాంచి
పలికె నప్పు డొక్కబకము మరచి

నావో! మానసమున లేవో! చేపలను జె
ల్లలను నత్తలనుఁ దలంప వైతి! 9

క. అనిన మరాళము కొంగనుఁ
గనుఁగొని యి ట్లనియె మిగులగర్వముతోడన్
ఘనముగ బకముల కెదలోఁ
గినుక జనింపఁగనుఁ జాలఁగేలి సలుపుచున్. 10

తే. ఆలకింపుఁడు! కొక్కెరలార యచట
గొంగలును మరి నీరుకాకులును లేవు
బాతులునుఁ దీతువలుఁ గానఁబడవు లేనె
లేవు జలకుక్కుటములును లావుకములు. 11

ఆ. పీత లనెడుమాట వినఁ గూడ దచ్చోటఁ
జేపజెల్ల లనుచుఁ జెప్పరాదు
నత్త లనెడునుడి వినంగ రా దెన్నఁడు
నట్టివాని మేము ముట్టఁబోము. 12

తే. మానస సరస్సులో స్నాన మాచరించి
బంగరుసరోజములతూండ్లు పరగ నమలి
యెలమిఁ గ్రోతుము దివసము లెల్లఁ బరమ
హంస లనియెడునామము సార్థకముగ. 13

క. పాలుఁ గొని నీళ్లు విడువం
జాలెడునే ర్పెందుఁ బక్షిజాలములందున్
జాలఁగఁ గల దెవ్వరికి! మ
రాళములకు మాకు గా కిలాతలమందున్. 14

బ్రహ్మలోకంబు మొదలుగాఁ బదియునాల్గు
భువనములయందు సంచరింపుదుము మేము

వలువుమీ రెడుమందయానముల చేత
గణుతఁ గన్నార మెల్లలోకముల మేము. 15

ఆ. జీవహింసఁ జేసి జీవింత్రు నిరతంబు
దురిత మనక మీరు దుష్టవృత్తి
మాకు మీకు "హస్తిమశకాంతరము" కల
దరసిచూడ బకములార! వినుఁడు! 16

తే. హంస యీరీతిఁ దమగొప్ప నభినుతముగఁ
జెప్పఁగా విని కొంగలు చిత్తములను
సిగ్గుపాటు నసూయయుఁ జెంది కరము
నిరసంబున హంసకు నిట్టు లనిరి. 17

క. సారెకు మాపరు వెరుఁగక
నోరికి వచ్చినవిధాన నుడివెద విటు లా
రార? మద మింత యేటికిఁ!
క్రూరా! నినుఁ బట్టి కొట్టి క్రొవ్వడఁతు మిఁకన్. 18

క. నో రెత్తఁబోకు మంచునుఁ
గారు లఱవఁబోకు మనుచుఁ గదలకు మనుచున్
జేరి బకంబు లనేకప్ర
కారంబుల హంసఁ గవిసి కడుఘోరముగన్. 19

క. కాఱియలఁ బెట్టఁదొడఁగిన
వారించుచు నొక్కవృద్ధబక మి ట్లను ని
ష్కారణము చూడవచ్చిన
వారిని బాధింతు రకట? పాపము కాదే! 20

క. పావుల నైనను నెగ్గులఁ
గావించినవారి నైనఁ గరుణింపఁ దగున్

భావించి మాడఁగాఁ దమ
యావాసంబునకుఁ జూడ నరుదెంచు నెడన్. 21

క. కల్లో! నిజమో! మనకడ
నల్లనఁ దనగొప్పఁ జెప్పె నదియునుఁ దప్పే!
యెల్లిదమె! మనకు నేఁడో!
యెల్లియొ! తెల్లముగఁ దెలియదే యిదియెల్లన్. 22

క. పదుగుర్ మొకటై యీతని
సదపద మొనరిచితిమేని సమయ మొదవినన్
మద మణచరె! యిది పిన్ననుఁ
గదిసి మరాళములు మనబకంబుల నెల్లన్. 23

తే. వారి కవ్వారిగా విధిబలము కలదు
వాయసము లాతనికి హంసవార మగుట
వైర మెప్పుడు మనలకు వారితోడఁ
బోరిలోఁ గెల్వఁబోలదు వారి మనకు. 24

క. ఎదిరిబలముఁ దనబలమును
మదిఁ దలపోయక యె కరము మాత్సర్యమునన్
గదనమునకుఁ గదిసిన నా
పద తప్పదు నిక్క మెంతబలవంతునకున్. 25

క. కావునను మీర లీతని
కేవిధ మగుసెగ్గు సేయకే దయ విడువం
గావలయును సాదుమనో
భావం బిది దీని మీరు పాటింపఁ దగున్. 26

క. అని యివ్విధమున బోధిం
చిన విని యావృద్ధబకము చెప్పినటుల హం

ను విడిచి కొంగలెల్లనుఁ
నెఁ దమతమ నెలవులకునుఁ జయ్యన నంతన్. 27

ళలగుఁ గొక్కెరలవాతఁ గూలఁబడక
గ్యవశమున నెట్టెటో బ్రతికి హంస
రె నిజవాసమైన కాసార సీమ
తుకు జీవుఁడా! యనుచు సంభ్రమము తోడ. 28

ఫలితార్థము.

నువుగాని వేళ నతివలార! కొలంది
రిఁజేరి గొప్ప వారలెందు
జ్ఞ వీగరాదు విజ్ఞ వీగువెలంది
ంస చందమునను హింసఁ జెందు. 29

౧౦-వ కథ బాలుఁడు గడియారము.

గలు బడిలోనఁ జదివెడు బాలుఁడొకఁడు.
వపరీక్ష దినంబులు దరియఁ గానె
ద్ధుఁడగునొక్క గురునొద్ద రేలుఁగూడ
నకుఁ డొసఁగిన యాజ్ఞచేఁ జదువుచుండె. 1

తిదినంబు నా యుపాధ్యాయుఁ డొకకొంత
వు మాపులందుఁజెప్పి చదువు
గఁ బవ్వళించి వేకువ జామున
ద్రలేచి విద్య నేర్పఁ దొడఁగె. 2

వదినంబునుఁ దప్పక తెల్లవారు
మునను మెలకువ రాక జాలమగుచుఁ
దువు సెడు చుండుటయును నొజ్జ మదిలోన
ంకొక్క చక్కనివెరవును నూహచేసి. 3

క. పెద గారు నొక యలారము
గడియారముఁ దెచ్చి మూడుగంటల కడఁ జో
ప్పడర నలారమునిడి తన
పడుకకుఁ జెంత నొకబల్లపయి నిడుకొనియెన్. 4

తే. దాని కతమునఁ దప్పక మే నెఱింగి
తెల్లవాఱు నందాక నా పిల్లవాని
కనుదినంబును విద్య నల్లననుఁ గఱపఁ
దొడఁగె నీరీతిఁ గొన్నాళ్లు గడచుటయును. 5

క. ఆమీఁద నాతఁడెంతయు
సోమరివాఁ డగుటచేత సుఖనిద్రకు నై
యేమియును వీలు లేమికిఁ
దాఁపదిలో నిట్టులనుచుఁ దలపోసెఁ గడున్. 6

క. ఈ గడియారము చేతఁ గ
దా గురుఁడు నిరంతరంబుఁ దా మేల్కొనియెన్
బాగుగ నిద్దుర వోనీ
కీ గతినను వేచుచుండెఁ గృపలేక కడున్. 7

క. ఇది లేకున్నపుడొక్కొ
క్కదినమ్మున నైన నిద్ర కవకాశము నా
కొదవెడునది యిది వచ్చిన
యది మొదలుగఁ నదియుఁ బోయె నకట కటకటా? 8

ఆ. కాన, దీని నెట్లుగా నైనఁ గాఁజేసి
యనుభవింతుఁ గాక యనుదినంబుఁ
గరవు దీరఁగాను గాఢనిద్రాసౌఖ్య
మనుచు నిశ్చయించి యాదినంబె. 9

తే. ఎవ్వరును లేని తఱినట కేఁగుదెంచి
పరగ నాగడియారము క్షణములోన
నద్దమునుఁ బ్రద్దలుగఁ జేసి యంత్రములను
నూడఁదీసియు మిక్కిలి పాడుఁ జేసి. 10

క. ఏమియు నెఱుఁగని మాదిరి
గామసలుచు బాలుఁడుండెఁ గౌతూహల మెం
తే మదినిఁ బొదల నాటిని
శాముఖమున నొజ్జ లటకుఁజనుదెంచి వెసన్. 11

క. గడియారము పాడి పాడియై
పడియుండుటఁ జూచి కోప పరవశుఁడై యా
బుడుతనిఁ బొడఁ గాంచియునిటు
గడియారము చెడుటకేమి కారణ మనినన్. 12

ఆ. అయ్యవారితోడ ననియె నాబాలుండు
నేటిదినము నేను నిద్రలేచి
నిత్యకృత్యములను నెరవేర్చి బడికేగి
యిప్పు డిపుడె వచ్చి తింటి కడకు. 13

తే. ఇంతకన్నను నితర మే నేమి యెఱుఁగ
నయ్య! మీయాన! యెపుడు బొంకాడు వాఁడఁ
గానటంచునుఁ జెప్పుచుఁ గంటనీరు
గారనేడ్చిన మదిఁ గనికరము నొంది. 14

తే. అతనినూరార్చి యా యుపాధ్యాయుఁ డపుడు
నాటి పాఠములన్ని బోధ నమ్మొనర్చి
శయ్యపైఁ జేరి శయనించి సగమురాత్రి
వేళలేచి శిష్యునిఁ జదివించెఁ గరము.

తే. అది మొదలు తాను ముదుసలి యగుటఁ దనకుఁ
గ్రమముగా నిద్ర పట్టని కారణమునఁ
గాల పరిమాణమును సరిగా నెఱుంగఁ
జేయు తన గడియారము చెడుట కతన. 16

తే. నిత్యము నిశీథమునఁ దాను నిద్రలేచి
బాలకుని మేలుకొలిపి తెల్లవాఱు దాక
విధి వి రామము లేకొక విధముగా నె
గురుఁడు శిష్యునకును విద్యఁ గఱపఁ దొడఁగె. 17

ఆ. బాలకుఁడునుఁ దనదు ప్రాలు మాలిక చేత
నిట్టి పుట్టి మునుక పుట్టె ననుచు
నాత్మ నెరిఁగి తనదు నాగడంబునకునుఁ
బరితపించె మదిని మరియు మరియు. 18

ఫలితార్థము.

తే. కడు దురాలోచనలుఁ జేసి యొడలు వంచి
పనులు చేయక తప్పించు కొనఁగఁజూచు
నబ్జనేత్రకుఁ దొంటి సౌఖ్యంబుఁ బోయి
యధికమగుఁ గష్టమే వచ్చు నబలలార! 19

౧౧-వ కథ ఇలకోడి, బిడ్డ.

తే. మున్ను కా నొక యిలకోడి ముద్దు లొలుకు
తనదు పసిబిడ్డతో నొక్క మనుజునింటి
వాకిటనుఁ గల కలుగులో పలనుఁ జేరి
నిండు వేడుకఁ గాపురం బుండె నచట. 1

తే. సుఖముగాఁ గాలమునుఁ బుచ్చు చొక్కనాటి
రేయి నయ్యిలకోడి కూర్మిసుతఁ జెంతఁ

చేరఁగాఁబిల్చి యక్కునఁజేర్చి ప్రియము
గదుర నీరీతి నీతినిఁ గఱపఁదొడఁగె. 2

తే. అమ్మరో! నాదువాక్యమ్ము లాలకింపు
మేమరియు నైన నవ్వలి కెన్నఁ డైన
నేగ కీ వొంటరిగ మనలాగ దాటి
యే గితేనియుఁ జెడుదు వాలాగు వినుము. 3

తే. బాల! యే మందు నిది కలికాల మగుటఁ
గోపచిత్తు లున్మత్తులుఁ బాపపరులు
మాయదారులుఁ జోరులు మలసి యురక
బాధ లొనరింపు చుందురు సాధులకును. 4

చే. మరియు, వినుము మున్ను మనవార లెందరో
యవల కరిగినార లందు నెక్కు
రైనఁ గాని మరల వారు చెన్నఁటులచేఁ
జిక్కు చేవఁ దక్కి చెడుటె కాని. 5

తే. కావునను, నీ వెపుడు మనకలుఁగు దాటి
యావలకుఁ బోవలవ దంచు వేవిధముల
మరియు మరియునుఁ జెప్పి యమ్మాత మేత
బొట్టియకుఁ బెట్టి తద్దయు బుజ్జగించి. 6

తే. ప్రొద్దుపోవుటయునుఁ దనముద్దుబిడ్డ
నెనరు తనరంగ జోకొట్టి నిదురఁబుచ్చి
తానుఁ బవళించె మరికొంతతడవునకును
లేతయిలకోడి మేల్కాంచి లేచి వచ్చి. 7

తే. జనన చేసినహితబోధ సరకుఁ గొనక
లాగలోనుండి మెల్ల మెల్లన నెక్కింత

మీఁది కెగఁబ్రాకికొనివచ్చి మిన్నునందు
మెరయుచుక్కల వేనవే లరసి యరసి. 8

తే. ఉల్లమునఁ జాల నుప్పొంగి యొడలు మరచి
తన్ను మును భయపెట్టినతనదుతల్లి
నెంతయును నిందసేయుచుఁ గొంతవడికి
నొక్కభూమియొద్దునుఁ జేరి యుత్సుకమున. 9

క. నలుగెలఁకులుఁ బరికించిన
లలి నాకాశముననుండి రాలినయలచు
క్కలవలె మిడుఁగురుఁబురువులు
తలతల మని మెరసె నెద ముదము తలుకొత్తన్. 10

తే. దీపకళికావళులు పటుదీప్తి గలిగి
పచ్చగా నారఁ బండినపండ్లవలెనుఁ
గానవచ్చి యెల్లెడలనుఁ గన్నుఁగవనుఁ
బండు వొనరించు చుండెను మెండుగాను. 11

క. వాకిట నాడెడుబాలల
కేకలు సుందరులు పాడుగీతములును వీ
ణాకిన్నరాదినాదము
లేకం బై మధురముగ లలిన్ వినవచ్చెన్. 12

తే. అప్పు డాపిల్ల ఝిల్లిక హర్ష మాత్మఁ
బట్టలేక బొఱియ దాటి బట్టబయటి
కేగుదెంచి యెలుంగెత్తి గింగు రనుచుఁ
జెవులు చిల్లులువడ రొద సేయఁజొచ్చె. 13

తే. తోడనే దాపుననుఁ గలగోడనుండి
బల్లి యొక్కటి దానిపైఁ బడి బలిమిని

నోటఁ గఱచిపట్టి తినంగ నున్నయట్టి
తఱినిఁ జింతింపఁ దొడఁగె డెందమున నిట్లు. 14

తే. అయ్యయో! యెంతవెంగలి నైతిఁ దల్లి
మాట జవదాటి బల్లిచే మడియు చుంటి
నింక నిపు డేమి చేయుదు నెవరు దిక్క-
టంచు వగచుచు దాని కాహార మయ్యె. 15

ఫలితార్థము.

తే. ఆతివ! పెద్దలమాటల కడుగుదాటు
బోటి తనతల్లిమాటను దాటినట్టి
లేతయిలకోడిరీతిని ఘాత నొందుఁ
గానఁ దల్లిదండ్రులయానఁ గడవ రాదు. 16

క. స్ఫీతమ్ముగ మృదులవచో
పేతమ్ముగ మంగిపూడి వెంకయచే శ్రీ
నీతికథామంజరి శ్రీ
హృత్తాపసరోజకుంజరి రచింపఁబడెన్.

స్త్రీనీతికథామంజరి.

శుద్ధపత్రిక.

పుట.	పద్యము.	తప్పు.	ఒప్పు.
2	10	వీక్షించు	నీక్షించు
6	11	చిప్రము	చిత్రము
,,	12	దలను	దలలు
,,	13	యద్గాని	యద్దాని
7	5	నాడునక్క	యాడునక్క
8	10	పిల్లలగోతి	పిల్లలకోతి
13	15	గంగిరెగ్దు	గంగిరెద్దు
14	18	నెయ్యేడకో	నెయ్యోడకో
16	8	అతిసులువుగగ్రహియింపుచు	అతిసులభముగగ్రహింపుచు.
17	15	కన్నునుఁగరంబు	గలహారులకన్న.
20	10	ఘాతకుడై	ఘాతుకుఁడై
26	21	దైవచింతమ్మను	దైవచింతనమ్మను
30	8	సగర	సరగ
32	20	ప్రతినంబు	ప్రతిదినంబు
35	35	గతిమాలినవాద	గతిమాలినవాడ